'బిసిల ద్రోహి చంద్రబాబు'

ప్రజాశక్తి – కాకినాడ

చంద్రబాబు నాయుడు బిసిల ద్రోహి అని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేసిందని, చంద్రబాబు జీవితమంతా నాటకాల బూటకమేనని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. కాకినాడలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్ వాలంటీర్ వ్యవస్థపై పూర్తి అవగాహనతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. మోదీని ప్రసన్నిస్తూ ఈ మధ్యన మాట్లాడటం చంద్రబాబు నాయుడు కొత్త వేషమన్నారు. 2024 లో చంద్రబాబు నాయుడికి ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్ మెంట్ తెచ్చిన ఘనత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిదే అని, ఇచ్చిన హామీల్లో 80 శాతం పూర్తి చేసిన జగన్ మోహన్‌రెడ్డికి 2024 లో ముఖ్యమంత్రిగా ప్రజలు పట్టంకట్టడం ఖాయమన్నారు.

బిజెపిని గద్దె దించాలి

- సిపిఎం ప్రచారభేరి

ప్రజాశక్తి - కోటనందూరు

ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాది బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం ప్రజలపై పన్నుల భారాలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు కోటనందూరులో, తుని పట్టణంలో గర్ల్ హైస్కూల్ సెంటర్లో సిపిఎం ప్రచారభేరి బహిరంగ సభను నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ సభ్యులు జి. బేబి రాణి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చిందని. మోదీ అమిత్‌షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి ప్రజల మధ్య మత విద్వేషం రాజేస్తోందని, మరోవైపు అదాని అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణిచివేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ఓడరేవుల్ని, వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగుల బతుకులు అగాధంలోకి జారిపోతున్నాయని, కార్మికులకు కనీస వేతన అమలు చేయట్లేదని, ఉపాధి హామీ పథకాన్ని అటకెక్కించిందని, మహిళలకు రక్షణ లేకపోగా దళితుల గిరిజన సంక్షేమానికి సామాజిక న్యాయానికి. దూరమైపోతున్న రన్నారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు. ఎస్‌కె పద్మ లోకవరపు బాలరాజు, అప్పల నరస, లోకేశ్వరి నాగలక్ష్మి, లోవా, బాబ్జి, లక్ష్మి, నక్కెళ్ళ శ్రీను ,బత్తిన నాగేశ్వరరావు, లావరాజు రాంబాబు ,వెంకన్న, మంగరాజు, ఉసిసా, మాణిక్యం పాల్గొన్నారు **పిఠాపురం :** సిపిఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా పట్టణంలోని స్థానిక ఉప్పాడ బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు డి శేషబాబ్జీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకువస్తూ వాటిని అమలు చేస్తూ కార్మికులు, ప్రజలపై అనేక భారాలు మోపుతున్నన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించవలసింది పోయి కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టేందుకు యోచిస్తోందన్నారు. మరొక్క సారి బిజెపి అధికారంలోకి వస్తే మాట్లాడే హక్కు కూడా ప్రజలందరూ కోల్పోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, కె.నాగేశ్వరరావు, మణి, చిన్న ప్రజా సంఘాల నాయకులు డి సత్యనారాయణ, జి వీరబాబు, గోవిందా చారి, సూర్యనారాయణ, ఎస్ శ్రీను, గోపాలకృష్ణ, సత్యనారాయణ, రాజబాబు, సోమరాజు, సత్తిబాబు, అప్పన్న మోహనా చార్యులు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బేబిరాణి, సిపిఎం నాయకులు

పిఠాపురం ప్రచారభేరిలో మాట్లాడుతున్న సిపిఎంనాయకులు శేషబాబ్జి

ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 6వ స్థానం
- రెండో సంవత్సరంలో 8వ స్థానం
- ఉత్తీర్ణతలో బాలికలదే హవా

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఇంటర్ పరీక్షా ఫలితాలను రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో గురువారం విడుదల చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరంలో బాలుర కంటే బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 18,646 మంది బాలురు పరీక్షలు రాయగా 10,332 మంది (55 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 23,491 మంది బాలికలు పరీక్షలు రాయగా 14,554 మంది (62 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 15,712 మంది బాలురు పరీక్షలు రాయగా 10,093 మంది (64 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 21,121 మంది బాలికలు పరీక్షలు రాయగా 15,237 మంది (72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా 59 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 6వ స్థానం, రెండో సంవత్సరం ఫలితాల్లో 69శాతం ఉత్తీర్ణతతో 8వ స్థానంలో నిలిచింది. మొత్తం 42,137 మంది విద్యార్థులు ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాయగా 24,886 మంది పాస్ అయ్యారు. రెండో సంవత్సరంలో 36,833 మంది పరీక్ష రాయగా 25,330 పాస్ అయ్యారు.

- **వచ్చే నెల 24 నుంచి సప్లిమెంటరీ**

ఇంటర్ ఫలితాల రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఈ నెల 27 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. సప్లిమెంటరీ పరీక్షలకు 27 నుంచి మే 3 వరకు ఫీజు కట్టుకునే అవకాశం ఇచ్చారు. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 5 నుంచి 9 వరకు ప్రాక్టికల్స్ ఉంటాయి.

ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

వేధింపులపై ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై వేధింపులు, అక్రమ సస్పెన్షన్‌లు రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో జిల్లా చైర్మన్ తోటకూర రవిచక్రవర్తి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. చక్రవర్తి మాట్లాడుతూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి తీరు ప్రభుత్వ విద్యా రంగంపై నమ్మకాన్ని తగ్గించే విధంగా ఉందని తద్వారా ప్రయివేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహించే దిశగా చర్యలు ఉన్నాయన్నారు. వ్యవస్థాగతంగా ఉన్నటువంటి లోపాలను సరిదిద్దాల్సినటువంటి అధికారులు ఉపాధ్యాయులపై రుద్ది అక్రమ సస్పెన్షన్ చేయడం సహించమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ తెలియ జేశారు. ఫ్యాప్టో కన్వీనర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులను సైతం బహిరంగంగా దుర్భాషలు ఆడటం ఆయన అధికార దర్పానికి నిదర్శనమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము మాట్లాడుతూ అధికారులు వైఖరి మార్చుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిఇఒ అన్నపూర్ణకి వినతిపత్రం ఇచ్చార్లు. ఎపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు టి.వెంకటరావు, వెంకట్రాజు, బిటిఎ అధ్యక్షుడు బి.శరత్, ఫ్యాప్టో కార్యదర్శి ఫిలిప్ రాజు, యుటిఎఫ్ అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు, బి.నాగమణి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవి పెద్దిరాజు, గిరిధర్ గోపాలరావు శ్రీరాములు డిఆర్ క వర్మ సిహెచ్ వేణు, యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించాలని, పంట కోతలు అనంతరం కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా రోజూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కతిక అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, వ్యవసాయ, పౌర సరఫరాల, సహకార శాఖల అధికారులతో కలిసి సామర్లకోట మండలం ఉండూరు, వల్లూరు, జి.మేడపాడు తదితర గ్రామాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతుల నుంచి ధ్యానం శాంపిళ్ల సేకరణ, తేమ శాతం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలింపు, ధాన్యం రకాలు, గోనె సంచులు, హమాలీలు, రవాణా, ఎఫ్‌టిఈవో జనరేషన్ వంటి అంశాలపై జిల్లా కలెక్టరు..అధికారులతో మాట్లాడారు. ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు సూచనలిచ్చారు. తొలుత సామర్లకోట మండలం ఉండూరు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న తేమ శాతం యంత్రం పని తీరు, రైతుల రిజిస్ట్రేషన్ తదితరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వల్లూరు గ్రామంలో వద్దిపత్తి శివరామకష్ణ పంట పొలంలో ధాన్యం రాశిని పరిశీలించారు. అనంతరం జి.మేడపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని గోనె సంచుల నిల్వ, రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అంతటా రబీ పంటకోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. ఇందుకు వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు మరింత అవగాహన కల్పించి, పంట కోత కోసిన వెంటనే ధాన్యం సేకరించే విధంగా ప్రతిరోజు ఉదయం గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. బొండాలు రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ డీఎం డి.పుష్పమణి, డీసీవో దుర్గాప్రసాద్, సామర్లకోట ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి పి.వసంత మాధవి, సామర్లకోట మండలం తహసీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో అన్నవరం సత్యవతిదేవి బాలికల ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కాకినాడ జగన్నాధపురంలో ఉన్న శ్రీ అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభను చూపారు. ఇంటర్ రెండవ సంవత్సరం 1000 మార్కులకు గాను ఇసుకపట్ల వినూష 972 మార్కులు (ఎంపిసి), పాలపర్తి మౌనిక 970 మార్కులు (బైపిసి), లంకే వైష్ణవి 950 మార్కులు (హెచ్ఇసి), మల్లాడి వరలక్ష్మి 879 మార్కులు (సిఇసి)సాధించారు. కళాశాలకు మంచి పేరును తీసుకొచ్చిన విద్యార్థినులకు యజమాన్యం అభినందనలు తెలిపింది.

అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ అమలుకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు గ్రాడ్యుటి ఇవ్వాలని సుప్రీంకోర్టు గత ఏడాది 25న తీర్పు చెప్పినప్పటికీ ఈనాటికీ దీనిని అమలు చేయకపోవడం అన్యాయమని, వెంటనే దీనిని అమలు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ జి ఉషకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి దాడి బేబీ మాట్లాడుతూ అంగన్వాడీలను వర్కర్లుగా గుర్తించి గ్రాడ్యుటి చెల్లింపు చట్టం 1972 ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిందన్నారు. కార్యక్రమంలో జాగారపు సూర్యకుమారి, నారాయణమ్మ, బూరమ్మ,రాణి, సిఐటియు నాయకులు డి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

విద్యారంగాభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలు

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలను అమలుచేస్తోందని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా, నార్పలలో జగనన్న వసతి దీవెన పథకం లబ్ధి మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాలో నేరుగా జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకినాడ కలెక్టరేట్ నుంచి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపి వంగా గీత, కలెక్టర్ కతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులు వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మంత్రి వేణుగోపాలకష్ణ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జగనన్న వసతి దీవెన లబ్ధికి సంబంధించిన మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపి గీత మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఏటా రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ. 15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా లబ్ధి మొత్తాన్ని జమచేస్తోందన్నారు.

మెగా చెక్కును అందజేస్తున్న మంత్రి వేణు, ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా

జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాకినాడ జిల్లాలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద 42,433 మంది విద్యార్థులకు రూ. 40.27 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ కతికా శుక్లా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయ శాంతి, వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు.

కాజులూరు మండల అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష

కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బుధవారం మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ .. కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి కాజులూరు మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. కాజులూరు మండలంలో రబీ కోతలు పూర్తవుతున్నందున రైతులకు ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని, కూరాడ డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగింపు పూర్తి చేయాలని, ఆక్వా రైతులు చెరువులకు డ్రెయిన్లు సక్రమంగా పెట్టుకు నేలా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ సమీక్షలో మండలంలో మొత్తం 2443 మంది అర్హులను గుర్తించి 1972 మందికి పట్టాలు జారీ చేశామని, మరో 471 మంది లబ్దిదారులకు 10 ఎకరాలు భూసేకరణ చేపడుతున్నట్టు జెసి ఎస్.ఇలాక్కియా వివరించారు. దుగ్గుదూరు, గొల్లపాలెం పిహెచ్‌సిలలో వైద్యులు, సిబ్బంది నూరు శాతం భర్తీ చేశామని, భూ రీసర్వే ప్రక్రియ 12 గ్రామాల్లో పూర్తికాగా, మిగిలిన గ్రామాల్లో మూడు నెలలోపు సర్వే పూర్తి చేయస్తామని కలెక్టర్ కతిక వివరించారు. జగనన్న కాలనీలలో నిర్మాణాల వేగవంతానికి, నాడు నేడు రెండు దశల పనులన్నిటిని జూన్‌లోగా పూర్తి చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో మెరు గైన పోషకాహారం అందించాలని, డ్రిల్లింగ్ కార్యకలాపాల వల్ల ఉపాధి కోల్పో తున్న మత్స్యకారులకు ఒఎన్‌జిసి సంస్థ అందిస్తున్న పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు ఈ అంశాలపై ఆయా శాఖల అధికారులు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

చైర్‌పర్సన్ తులసి మంగతాయారుకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంచాలి

- మున్సిపల్ ప్రజాప్రతినిధులకు సిపిఎం వినతిపత్రం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలో 30 పడకలుగా ఉన్న ఏరియా ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీమంగ తాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి,వార్డు కౌన్సిలర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడుతూ గతంలో టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు పెద్దాపురం ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేస్తామని రెండు దశాబ్దాలుగా హామీ ఇస్తూనే ఉన్నాయన్నారు. ఏరియా ప్రభుత్వాసుపత్రిగా పేరు మార్చారు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్ట్యా ఈ ఆసుపత్రిపై పెద్దాపురం పట్టణ ప్రజలే కాకుండా సమీప మండలాల్లో ఉన్న గ్రామాల నుంచి ప్రతిరోజు 500 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి వస్తున్నారన్నారు. డాక్టర్ల కొరత, కొత్త భవనానికి కరెంటు నిర్వహణకు ప్రత్యేక సిబ్బంది లేకపోవడంతో మరమ్మతులు సకాలంలో చేయక తరచూ రోగులు విద్యుత్ సమస్యతో అవస్థలు పడుతున్నారన్నారు. ఆరోగ్య శాఖా మంత్రి మాట్లాడుతూ పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగానే నిర్వహిస్తామనిశాసన సభలో ప్రకటించడం అన్యాయమన్నారు. మున్సిపల్ కౌన్సిల్ 100 పడకల ఆసుపత్రిగా పెద్దాపురం ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరుతూ కౌన్సిల్లో తీర్మానించి తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, డి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష, ఎసిడిపిఒ ఎ.జ్యోతిల ఆధ్వర్యంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 17 అంగన్‌వాడీ కేంద్రాలలో గుడ్లను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని రామారావుపేట, వరహాలయ్య పేటలతోపాటు పలు మండలా ల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లతో కలిసి గుడ్ల సైజు, వాటి స్థితి, బరువు, నాణ్యతలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుడ్లు సరఫరా చేసే ముందు మూడు దఫాలు తనిఖీలు నిర్వహించి బరువు చూసి నాణ్యత గల గుడ్లనే అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాలని గుడ్లు సరఫరా చేసే పౌల్ట్రీ యాజమాన్యాలకు ఆదేశించా మన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు తీసుకునే ముందు అంగన్‌వాడీ వర్కర్లు గుడ్డు నాణ్యత, బరువు ధ్రువీకరించుకోవాలని, గుడ్లు సరఫరా నుంచి లబ్ధిదారునికి చేరే వరకు ప్రతి దశలోనూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ప్రస్తుత వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గుడ్లు త్వరగా పాడైపోయే అవకాశం ఉన్నందున దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ వర్కర్లు ఈ గుడ్లను లబ్ధిదారులకు త్వరగా అందజేయాలని ఆదేశించామన్నారు. గుడ్ల సరఫరాలో నాణ్యత పరంగా ఎటువంటి తేడాలు గుర్తించినా వెంటనే అధికారులకు తెలియజేయాలని అంగన్‌వాడీలను ఆదేశించామన్నారు. తమ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో, పెద్దాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లకు సంబంధించి ఎటువంటి తేడాలు కనిపించలేదన్నారు. ఈ తనిఖీల్లో అంగన్‌వాడీ సూపర్వైజర్లు పి.బూసమ్మ,ఎస్ అమ్మాజీ, ఎన్ ఉమాదేవిలు పాల్గొన్నారు.

పెద్దాపురంలో గుడ్లను పరిశీలిస్తున్న సిడిపిఒ ఉష, ఐసిడిఎస్ అధికారులు

ఇంటర్ ఫలితాల్లో శ్రీ హనుమంతరాయ జయకేతనం

ప్రజాశక్తి - పిఠాపురం

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని స్థానిక శ్రీ హనుమంతరాయ జూనియర్ కళాశాల ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు టౌన్ ఫస్ట్ ,అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి విజయ్ కేతనం ఎగురవేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.గంగా మహేష్, అకాడమిక్ డైరెక్టర్ ఎ.ఆనంద్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో సుంకర సౌమ్య 978 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచిందన్నారు.970 మార్కులతో బి శివ సత్య ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో ఎం గ్రీష్మ శ్రీ 969 మార్కులు, సిఇసి గ్రూపులో 936 మార్కులతో బి.భవ్యలు టౌన్ ఫస్ట్ గా నిలిచారన్నారు. మొదటి సంవత్సరం సీఈసీలో 480 మార్కులతో ఎస్ భవ్య,ఎంపిసిలో 455 మార్కులతో ఎస్ సుజనాలు టౌన్ ఫస్ట్ సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

గండేపల్లి తహాశీల్దార్‌గా సత్యనారాయణ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండల తహాశీల్దార్‌గా కెవివి సత్యనారాయణ బుధవారం బాధ్యతలు చేప ట్టారు. విఆర్ఒ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజలకు సకాలంలో సమస్య పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి సకాలంలో రేషన్ అందించడానికి తన వంతు కషి చేస్తానని అన్నారు సమావేశంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి కౌన్సిల్ సమావేశంలో అధికారులకు ప్రజా సమస్యలు వివరిస్తున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. బుధవారం చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో జనసేన కౌన్సిలర్ మాట్లాడుతూ బొప్పే వారి వీధి, తిమ్మరాజుపేటలలో డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. వైసిపికౌన్సిలర్ కనకదుర్గ, కౌన్సిలర్ ఆరేళ్ల వీరరాఘవ ఇరిగేషన్ కాలువ కోసం తవ్వకాలు జరిపి వదిలేశారని, డ్రెయిన్లలో పూడికలు తీయించాలని కోరారు. దీనిపై చైర్ పర్సన్ తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాదులు మాట్లాడుతూ సమస్యలు లిఖితపూర్వకంగా అధికారులకు తెలియజేస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది పట్టణమంతా పరిశీలన జరిపి మున్సిపల్ స్థలాలను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలన్నారు. విడదాసరి రాజా మాట్లాడుతూ ఆదివారం సంత జరిగే సంత మార్కెట్ వద్ద పబ్లిక్ టాయిలెట్లు, మంచినీటి కుళాయిల సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర,వైస్ చైర్మన్లు సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి, టిపిఒ ఉమామహేశ్వరరావు, డిఇఇ ఆది నారాయణ రావు, ఎఇ కృష్ణ జీవప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై మాట్లాడుతున్న కౌన్సిలర్ నూక రత్నం

సమష్టి కృషితోనే టిడిపి విజయం

ప్రజాశక్తి - సామర్లకోట

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్పలు పిలుపునిచ్చారు. స్థానిక రైతు భవన్లో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సామాజిక మాధ్యమాల ద్వారా వినూత్న రీతిలో చేపట్టే ప్రచార కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఎంఎల్ఎ చినరాజప్ప అధ్యక్షతన నిర్వహించారు. యనమల మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో మళ్లీ ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్న రాజప్పయే అని ఆయన స్పష్టం చేస్తూ గత ఎన్నికల్లో మాదిరిగానే పార్టీ క్యాడర్ అంతా విశేషంగా కృషి చేసి ఆయను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ ఆలోచనలను ప్రజలకు తీసుకువెళ్లేందుకు సులువైన మార్గాలను ఈ శిక్షణలో అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల వివరిస్తారన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఆడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు కంటే జగదీష్ మోహన్, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పార్టీ కౌన్సిలర్లు బలుసు వాసు, గొర్రెల విజయలక్ష్మి, నాయకులు కాళ్ళ రవీంద్ర, పడాల వీరబాబు, ఎండి సైపుల్లా, తాతపూడి వంశీ, నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకష్ణుడు

నేరాలు ఘోరాలు

రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు మండలంలోని తాటిపాక సెంటర్లో బుధవారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన సిరిగం కన్నయ్య నాయుడు(52) మతి చెందినట్లు కోటనందూరు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు. కన్నయ్యనాయుడు బోధవరం గ్రామం నుండి ఎస్ రాయవరం మండలం భీమవరం బైక్‌పై వెళుతుండగా, తుని నుండి కోటనందూరు వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో కన్నయ్య నాయుడు అక్కడే మతి చెందాడు. మరో బైక్‌పై వస్తున్న ఇద్దరిలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కన్నయ్య నాయుడు మతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ స్వామినాయుడు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని గొప్పకొండ సమీపంలో బుధవారం గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 250 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తుని రూరల్ సిఐ సన్యాసిరావు తెలిపారు. ఇతర రాష్ట్రానికి చెందిన షేక్ నజీర్ హుస్సేన్ అనకాపల్లి జిల్లా చింతపల్లి నుండి తునికి కారులో గంజాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని తెలిపారు. వ్యక్తిని అరెస్ట్ చేసి, కారును సీజ్ చేసినట్లు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు.

500 మద్యం సీసాలు పట్టివేత

సామర్లకోట రూరల్ : యానాం నుంచి సామర్లకోట మీదుగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 500 క్వార్టర్ లిక్కర్ బాటిళ్లను సామర్లకోట పోలీసులు బుధవారం స్వాధీనం చేసు కున్నట్టు సీఐ కె దుర్గాప్రసాద్ తెలిపారు. కాకినాడ సామర్ల కోట ఏడీబీరోడ్‌లో అనుమానాస్పదంగా వెళుతున్న ఆటోలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా పాండిచ్చేరి స్టిక్కర్లతో 500 మద్యం బాటిళ్లు గుర్తించారన్నారు. ఈ మేరకు మద్యం తరలిస్తున్న ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

ఉద్యోగం పేర మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉద్యోగం పేరుతో మోసం చేసినవారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.సురేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు మామిడాల ఈశ్వర్‌కుమార్ మేకోడేలు అన్న కుతురికి ఉద్యోగం ఇప్పిస్తానని రామచంద్రపురం వాడపల్లివారి వీధికి చెందిన ఇసుకపట్ల సతీష్‌కుమార్ నమ్మ బలికాడు. మంత్రి వేణు పేర నకిలీ పాడ్ తయారు చేసిన లెటర్ వారికి ఇచ్చి రూ.7 లక్షలు కాజేశాడు. ఈ మేరకు ఈశ్వర్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేశారు.

20 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

బుధవారం సీతానగరం ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎంవిఆర్ రెడ్డికి అందిన సమాచారం మేరకు నల్గొండ గ్రామ శివారులో ఉన్న మెట్టగంగాలమ్మ గుడి దగ్గరలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రాపాక నుంచి కోటికేశవరం వెళ్లే రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక మోటార్ సైకిల్ పై ముగ్గురు వ్యక్తులు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామని సిఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. గోకవరం మండలం కృష్ణుడుపాలెంకు చెందిన గూడెల భార్గవ్, సీతానగరం మండలం రాపాకకు చెందిన వెన్న సందీప్, చినకొండేపూడికి చెందిన సుందరపల్లి సందీప్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి 21.205 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గోకవరంలో గంజాయి విక్రేతలనుంచి వీరు గంజాయి కొనుగోలు చేస్తారని తెలిపారు. సీతానగరం చుట్టూ ప్రక్కల గంజాయి తాగే వారికి అమ్ముతున్నారని తెలిపారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - ఆలమూరు

ఎస్‌పి ఉత్తర్వుల మేరకు అమలాపురం ఎస్ఇబి ఆఫీసర్ వి.శివరామకృష్ణ సమక్షంలో రూ.60 వేల విలువైన మద్యం బాటిళ్లను బుధవారం ధ్వంసం చేశారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం 180 ఎంఎల్ బాటిల్స్ 1,860, డ్యూటీ పెయిడ్ లిక్కర్ కి సంబంధించిన 180, 750 ఎంఎల్ బాటిల్స్ 75 మొత్తం కలిపి 355 లీటర్లు రూ.60,430 గల బాటిల్స్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.82 .35 లక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్నకు హుండీల ద్వారా రూ.82,35,872 ఆదాయం సమ కూరింది. హుండీల ఆదాయాన్ని బుధవారం ఆలయ ముఖ మండపంలో పలివెల ఉమాకొప్పులింగేశ్వరస్వామి ఆలయం అధికారి ఎన్ఎస్‌వి.ప్రసాద్‌రాజు, ఉప్పలపాటి జానకమ్మ అన్నదాన సత్రం ఇఒ ఎం.రాధాకష్ణ పర్యవేక్షణలో లెక్కించారు 34 రోజులు కాలానికి రూ.82,35,872 నగదు, 20 గ్రాముల బంగారం, 414 గ్రాముల వెండి, వివిధ దేశాల కరెన్సీలు సమకూరాయి. విశ్వేశ్వర స్వామి వారి హుండీల ద్వారా రూ.2,13,451 ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఇఒ ముదునూరి సత్యనారా యణరాజు, సర్పంచ్ పోచిరాజు బాబూరావు, ధర్మకర్తలు సురేష్ రాజు, శనగల సత్యనారాయణ, మెర్ల వెంకటేశ్వర రావు, భాను, వై.కనకారావు, ఆర్.రాజేశ్వరి పాల్గొన్నారు

రైతులను ఆదుకోవాలి : బొంతు

ప్రజాశక్తి - రాజోలు

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు అన్నారు. బుధవారం రాజోలు మండలం చింతలపల్లిలో తడిచిన వరి పనలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్‌రాజు, దొమ్మేటి సత్యనారాయణ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రమాణ స్వీకారం చేస్తున్న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

సేవా తత్వాన్ని అలవర్చుకోవాలి

లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి - యానాం

ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ శాఖ కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ బుధవారం స్థానిక జీవీఎస్ మినీ ఫంక్షన్ హాల్‌లో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చిక్కాల నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ పాల్గొన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ మంగతాయారు మాట్లాడుతూ క్లబ్ నూతన కార్యవర్గం మంచి కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేయాలని సూచించారు. తొలుత క్లబ్ అధ్యక్షుడు పులవర్తి వెంకటరమణమూర్తి, కార్యదర్శి డివివి సత్యనారాయణ, కోశాధికారి డిహెచ్.సతీష్‌చంద్రలతో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. సభ్యులకు బ్యాడ్జీలు పెట్టి సత్కరించారు. అనంతరం ఇద్దరి మహిళలకు కుట్టు మిషన్లు, కిరాణా కిట్లను ఎంఎల్ఎ అశోక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్‌గోయల్, పెద్దిరెడ్డి ఉమామహే శ్వరరావు, కృష్ణమూర్తి, డివిఎస్ రాజు, నవీన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విద్యుత్తు లైన్లు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12. 30 గంటల వరకు అడవిపొలం, దొమ్మేటి పేట, సీతారాంనగర్, సావిత్రి నగర్, గిరియంపేట, దరియాలతిప్ప ప్రాం తాలలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఇ లంక కృష్ణారావు బుధవారం తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

నలుగురికి "పుదువై కలై మామణి" అవార్డులు

యానాం నుండి నలుగురి పేర్లను "పుదువై కలై మామణి" అవార్డులను పుదుచ్చేరి కళలు సంస్కృతిక శాఖ ప్రకటించింది. సర్వేపల్లి రాధాకష్ణ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, విశ్రాంత జెఇ కోరుకొండ ప్రసాదరావు, రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఫైన్ ఆర్ట్స్ టీచర్ ముమ్మిడి శ్రీవీరనాగప్రసాద్, సీనియర్ ఆర్టిస్టు గ్రంధి సత్యనారాయణ యానాం నుంచి ఈ అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, ఆర్ఎఒ మునిస్వామి అభినందనలు తెలిపారు.

110 సెల్‌ఫోన్ల రికవరీ

అమలాపురం : పోలీస్ శాఖ కొత్తగా సెల్ ఫోన్స్ రికవరీ కోసం ప్రవేశ పెట్టిన షాట్ బాట్ సేవలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఎస్‌పి ఎస్.శ్రీధర్ అన్నారు. బుధవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వ హించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ షాట్ బాట్ ద్వారా 110 సెల్‌ఫోన్లను రికవరీ చేశామన్నారు. వాటిని తక్షణమే యజమానులకు అందిస్తామన్నారు. ఇంకా 200 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒకే వ్యక్తి పలుమార్లు ఫిర్యాదు చేయడం వల్ల మల్టీపుల్ ఎంట్రీలు అవుతున్నాయని వాటిని నివారించాలన్నారు. వేసవి దొంగతనాలు దృష్ట్యా మూడు సబ్ డివిజన్ పరిధిలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. వేసవి సెలవులకు బయటకు వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తే లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్‌ను ఆ ఇంట్లో పెడతారన్నారు. పట్టణాల్లో దుకాణదారులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఇంటర్‌లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో తిరుమల జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1,944 మంది పరీక్షలకు హాజరుకాగా 1,931 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 99.33 ఉత్తీర్ణత నమోదైందన్నారు. బైపిసిలో 486 మందికి 481 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 98.97 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఎంపిసి విభాగంలో కె.నవ్యశ్రీ 991, ఎంహెచ్.మోగానందభారతి 990, ఒఎన్ఎన్‌వి.శ్రీనివాస్, జిఎన్.డానియేల్, ఎవి. సుభాష్,, ఎస్‌విఎన్‌బి.ఆశిష్‌రామ్, కె.పి.శ్రీకల్యాణ్, ఎ.సిరిచందన, జి.వాసవి 989 మార్కులు, 86 మంది 985 మార్కులకు పైగా, 278 మంది 980పైన, 1,080 మంది 950కి పైగా మార్కులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో ఎం.గంగతల్లి 990, డి.కార్తీక్, పి.మహిమాన్విత, జి.మేఖన, కె.శ్రీమధురిమ 989 మార్కులు సాధించారన్నారు. 63 మంది 980 పైన, 131 మంది 970పైన, 232 మంది 950పైన మార్కులు సాధించారని తెలిపారు.

జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 2,748 మందికి 2,704 మంది ఉత్తీర్ణులై 98.40 శాతం ఉత్తీర్ణత సాధించారని, బైపిసిలో 438 మందికి 430 మంది ఉత్తీర్ణులై 98.20 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంపిసి విభాగంలో బిఎన్‌డి.మహేష్ 466, వివిబిఎన్. మణికుమార్ 466, జి.సత్యనారాయణ, ఆర్.పవిత్ర, డి.నాగసాయి, బిఎస్ఎన్‌వి.రమణ, పిఎస్.అబిష్, కెవివి.కృష్ణ, ఎం.దనేష్, విటిడి.భవాని, కెబి.జాగృతి, కెవి.వెంకటేశ్వరి, కెఎల్.భావన, ఎస్.యశస్విని, టిఎస్.సమీక్ష, సిహెచ్ఎస్.లావణ్య, బిసిహెచ్.శ్రీహర్ష, ఎం.దిందుశ్రీ, కె.అమృతమాల 465 మార్కులు సాధించారన్నారు. 85 మంది 464 పైన, 434 మంది 460 పైన, 1,185 మంది 450 పైన, 2,158 మంది 400పైన మార్కులు సాధించారని తెలిపారు. బైపిసి విభాగంలో ఒ.రితిక 436 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఎన్.రాధాకృష్ణ, పి.బేబిఅభిజ్ఞ డి.నవీన్, ఎల్.తన్మయి, జి.ఎవేంజలీవ్ 435 మార్కులు సాధించారు. 434 పైన 14 మంది, 433 పైన 19 మంది, 430పైన 57 మంది విద్యార్థులు, 425 పైన 120 మంది విద్యార్థులు, 420 పైన 175మంది విద్యార్థులు, 410 పైన 242 మంది విద్యార్థులు, 400పైన 286 మంది విద్యార్థులు మార్కులు సాధించారని ఆయన తెలిపారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ జి.సతీష్బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

'బొండాలు' రైతులు ఆందోళన చెందొద్దు

రామచంద్రపురం : బొండాలు రకం ధాన్యాన్ని పండించిన రైతులు ఆందోళన చెందొద్దని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. రామచంద్రపురం మండలం సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బోస్ పాల్గొని మాట్లాడారు. కేరళ ప్రభుత్వంతో ఇప్పటికే మాట్లాడి బొండాలు ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపీ లాడ్స్ నుంచి వచ్చే నిధులను మండలంలోని సర్పంచులకు, ఎంపిటిసిలకు అందిస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలాన్నరు. అనంతరం జాతీయ పంచాయతీ దినోత్సవ సందర్భంగా ఎంపికైన సర్పంచులకు, సెక్రటరీలకు అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఒ ఎన్.సలాట్‌రాజు, ఎఒ చాగంటి సుబ్రహ్మణ్యం ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

మామిడికుదురు : స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నాటక రంగాన్ని ప్రోత్సహించాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురులో కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఐదో వార్షికోత్సవాన్ని బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సి అవసరం అందరిపైనా ఉందన్నారు. జడ్‌పిటిసి కసిరెడ్డి అంజిబాబు మాట్లాడుతూ సంక్షేమ సంఘం భవనం ఏర్పాటుకు కషి చేస్తామన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి శంకర్రావు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కళాకారులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వృద్ధ కళాకారులందరికీ పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సత్యదేవుని బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - అన్నవరం

సత్యదేవుని బ్రహోత్సవాకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి ఎస్. సతీష్‌కుమార్ తెలిపారు. రత్నగిరిపై ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లపై బుధవారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్, పాలక మండలి సభ్యులు స్థానిక సర్పంచ్ కుమారరాజా, వివిధ శాఖల అధికారులతో ఎస్‌పి సతీష్‌కుమార్ సమన్వ సమావేశం నిర్వహించారు. బ్రహోత్సవాలను వీక్షించేందుకు వచ్చే యాత్రికులలో వృద్ధులు, చిన్నారులు, మహిళలకు, విఐపిలకు, సామాన్య యాత్రికులకు శ్రీఘ్రగతిన దర్శనం ఏర్పాట్లు చేసి, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన దేవాదాయ శాఖ అన్నవరం ఇఒను, ఆర్‌జెసిని ఎస్‌పి కోరారు. జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, స్థానిక పోలీసు అధికారులు, దేవాదాయశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి కొండపెకి, దిగువకు వెళ్లే ఘాట్ రోడ్లను, కొండ దిగువన

సమావేశంలో పాల్గొన్న దేవదాయ, పోలీసు, వివధ శాఖల అధికారులు

వాహనాల పార్కింగ్ నిమిత్తం నిర్దేశించబడిన ఖాళీ ప్రదేశాలను, భక్తులకు స్వామి వారి దర్శనం కోసం ఏర్పాటుచేసిన వివిధ క్యూలైన్లను, స్వామి వారి కళ్యాణం, గ్రామోత్సవం తిరిగే ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా పోలీసులు భద్రతా బందోబస్తు ఏర్పాట్లను, క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్ ప్రదేశాల పర్యవేక్షణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, దొంగతనాల నివారణ మొదలైన అంశాలపై సమావేశానికి హాజరైన వివిధ శాఖ అధికారులు, సిబ్బందికి ఎస్‌పి వివరించారు. సమావేశంలో పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు, డిఎస్‌పిలు సుంకర మురళీ మోహన్, ఎం.అంబికాప్రసాద్, ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు, అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్, ఎఎస్ఐ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనధికార మోటార్ల తొలగింపు

ప్రజాశక్తి - కాజులూరు

గృహాలలో అనధికారికంగా కుళాయిలకు వినియోగిస్తున్న మోటార్లను తొలగించ నున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. విక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపాలెం పంచాయతీ పరిధిలో గృహవాసాలలో అనాధికారికంగా కుళాయిలకు అమర్చిన విద్యుత్ మోటార్లను డిఎల్‌పిఒ వై అమ్మాజీ, కాజులూరు ఎంపిడిఒ సిహెచ్ ఇందిరా దేవి పంచాయతీ కార్యదర్శి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో విద్యుత్ మోటార్‌లు తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి విక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి ఇంటికి తాగునీరు చేరాలని ఉద్దేశంతో మోటార్‌లు తొలగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఈ విధంగా చేసినట్లయితే ప్రతి ఒక్కరికి తాగునీరు అందించగలమని ఆయన తెలిపారు.

మెరుగైన సేవలే కెసిబిఎస్ లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ

కెసిబిఎస్ అభివృద్ధిలో భాగస్వామ్యులైన ఖాతాదారుల ఆరోగ్యానికి కూడా సంస్థ భరోసాగా నిలబడుతోందని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి తెలిపారు. స్థానిక రామయ్య వీధిలోని సంఘ ప్రధాన కార్యాలయంలో బుధవారం కెసిబిఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు కోసూరి, పాలకవర్గ సభ్యులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ట్రస్ట్ హాస్పటల్ సహకారంతో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, నేత్ర వైద్యానికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఫణి రమణ భూషణ్, డాక్టర్ నిషాంత్, డాక్టర్ సురేష్, డాక్టర్ లక్ష్మి వైద్యసేవలు అందించారు. తొలుత సంస్థ మాజీ అధ్యక్షులు కీ.శే.కోసూరి కృష్ణారావు, కోసూరి యదుసూర్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు ఆర్‌వి రాజేంద్రకుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఒబిలిశెట్టి బాలయోగి, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, మేనేజర్ గంగాధరం పాల్గొన్నారు.

29న కాకినాడలో బిసి సెల్ సమావేశం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ సూర్య కళామందిరంలో ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటలకు జగనున్న జోన్-2 బిసి.సెల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు రాను న్నట్లు తెలిపారు. పెద్దబొడ్డు వెంకటాయపాలెంలో అమలాపురం పార్లమెంట్ బి.సి. సెల్ అధ్యక్షులు వాడ్రేవు వీరబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రూ. 34 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు మాయం చేశారని అన్నారు. రిజర్వేషన్లలో 10 శాతం కోత విధించి 16,800 మందికి పదవులు పదవులు దూరం చేశారన్నారు. ఈ మేరకు ఈ నెల 29వ తేదీన కాకినాడలో జరగబోయే అఖిల బిసి సెల్ సమావేశంలో ప్రభుత్వ విధానాలపై నిలదీ స్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, పొన్న మండ రామలక్ష్మి, కట్ట త్రిమూర్తులు, పెసింగి ఈశ్వర రావు, ఎం.జీ.ఆర్., పినపోతు సోమరాజు, పులుపకూర అప్పారావు ,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడికి నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాజమండ్రి జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాది యార్లగడ్డ శ్రీనివాసరావుపై ప్రతివాదులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపాడు లో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుగత శివ మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు పెరిగిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజాల చిట్టిబాబు, వెంకట రావు, ఆకాశపు నాగమల్లేశ్వరరావు, దివ్య ఉన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడి ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.గోవిందు బుధవారం సమీక్ష నిర్వహించారు. పని అడిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో ఎపిఒ లక్ష్మీనారాయణ క్షేత్ర సహాయకులు. టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి కాజులూరు

విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నందువల్ల గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల వరకు కాజులూరు సబ్ స్టేషన్ పరిధి కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం, ఒంటితాడి గ్రామాలు, గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఆర్యవటం ఇండస్ట్రియల్ పరిధిలోని ఆక్వా, ఇండస్ట్రి యల్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తు న్నట్లు ఎఇ జి.ప్రసాద్ బుధవారం తెలిపారు.

మహిళలకు కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

. రిలయన్స్ ఇండస్ట్రీస్ గాడిమొగ ఆధ్వర్యంలో వర్క్ షాప్ ఆన్ ఉమెన్ ఎంపవర్మెంట్‌లో భాగంగా టైలరింగ్ గ్రూపు మహిళలకు సామర్థ్యం పెంపుదల అనే అంశంపై గాడిమొగ కమ్యూనిటీ హాల్‌లో రిలయన్స్ ఆధ్వరంలోని టైలరింగ్ గ్రూపు 50 మంది మహిళలకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు ఆర్జించే విధంగా పడాల చారిటబుల్ ట్రస్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. మహాలక్ష్మి ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం, మురళీధర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల పిన్సిపల్‌గా సునీత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ డి సునీత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సహసర అధ్యాపక బందం సహకారంతో మంచి రిజల్ట్స్ వచ్చేలా కషి చేస్తామన్నారు. ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, ఇతర అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

దస్తావేజులు పడిపోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తమ్మవరం, సూర్యారావుపేటకు చెందిన స్థిరాస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ అనగా ది. 20-10-1910వ తేదీన సామర్లకోట రిజిస్ట్రార్ కార్యాలయం నందు యల్లబోయిన వసంత, తండ్రి: కాముడు మా తాత గారి పేరుతో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 1290/1910 మరియు ది. 08-01-1938వ తేదీన మా తాత గారి అన్ రిజిస్టర్డ్ వీలునామా ఈ రెండు దస్తావేజులు ది. 08-04-2023వ తేదీన యల్లబోయిన వసంతరావు, తండ్రి: రామన్న (లేటు) అను నేను ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లును కాపీలు నిమిత్తం సూర్యారావుపేట మా ఇంటి వద్ద నుండి దగ్గరలో గల జిరాక్స్ షాపునకు వెళ్తుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల డోర్ నెం. 3-280, రామాలయం వీధి, బి.సి.పేట, సూర్యారావుపేట, తమ్మవరం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా-533005, ఆంధ్రప్రదేశ్ అడ్రసుకు పోస్ట్ పంపించవల్సిందిగా కోరుచున్నాను లేదా ఫోన్: +91 7780149732 నెంబరుకి ఫోన్ చేసి తెలియజేయగలరు.

యల్లబోయిన వసంతరావు

ప్రకటన

మా క్లయింట్ అయిన రాయవరం మండలం, మాచవరం గ్రామ కాపురస్తుడు **కాదా ఏడుకొండలు, S/o. సుబ్బారాయుడు** గారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో WP No. 29585/2021, తేది. 9-12-2021న దాఖల చేసియున్నారు. సదరు కేసు విచారణలో ఉన్నది. మా క్లయింట్ అయిన కాదా ఏడుకొండలు గారికి తూర్పుగోదావరి జిల్లా, కరప మండలం, కాకినాడ సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నడకుదురు గ్రామం తాలూకూ పట్టా నెం. 1రులో సర్వే నెం. 87/4రులో పూరా య. 5-52 సెంట్లులో య. 0-30 సెంట్లు లేక చ॥గ॥ 1452 లు లేక చ॥మీ॥ 1214.01 ల్కు హద్దులు.

__వివరం:__ **తూర్పు:** తలాటం సూర్యారావు గారి ఆస్తి. **పడమర:** పబ్బినీడి నారాయణమూర్తి గారి ఆస్తి. **దక్షిణం:** తలాటం వారి ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. సమస్త ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

హక్కు, అనుభవం కలిగియున్నారు. సదరు ఆస్తికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకము మరియు టైటిల్ డీడ్ మంజూరు కొరకు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కోర్టులో పెండింగ్‌లో ఉన్నది. సదరు అప్పీలు తాలూకు WP No. 29585/2021, దావా హైకోర్టులో విచారణలో ఉన్నది. మా క్లయింట్ హక్కు, అనుభవములు కలిగిన సదరు ఆస్తిని ముమ్మిడి సత్య జ్ఞానేశ్వరీదేవి, మిరియాల వీరభద్రరావు, బండే పట్టాభిరామయ్య, ముమ్మిడి సుదర్శన రావు, ఇంకా కొంతమంది కలసి తప్పుడు పత్రములు సృష్టించుకొని నా క్లయింటుకు సంబంధించిన సదరు ఆస్తిని వేరొకరికి నకిలీ పత్రములు సృష్టించి క్రయ, విక్రయాలు జరిపిన యెడల అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. సివిల్, క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

PAVANI SIVA KUMAR, M.A., LLM,
Advocate, High Court of A.P.
Door No. 8-15/25,
Venkateswara Nagar, IInd Street,
Mangal Das Nagar 2nd Lane
Guntur-01, Cell: 9441767199

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
__M.V.O.P. No. 69/2022__

__Between:__
Goddeti Pawan ...*Petitioner*
AND
Magapu Satyanarayana and others ...*Respondents*

__Notice to Respondent:__
__R-2:__ Madicharla Gaja Venkata Prasad, S/o. Venkata Suryanarayana Murthy, Hindu, age not known, Door No. 4-6, Main Road, Bhatnavilli Village, Amalapuram, E.G.Dt. Pin: 533222 (Owner of Tractor cum Trailer bearing Regd. No. AP 05 BJ 8954 & AP 07 Y 8794)
In the above M.V.O.P. No 69/2022 the 2nd respondent hearing date stand posted to **23-05-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.
__Hearing date: 23-05-2023__

N.RAJASEKHAR, Advocate
Amalapuram, E.G.Dt
Amalapuram
Dt: 11-04-2023 Cell: 9849193665

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
__M.V.O.P. No. 22/2022__

__Between:__
Gollamandala Lakshmi Kumari and another ...*Petitioner*
AND
Ch.Mutyalarao and others ...*Respondents*

__Notice to Respondent:__
__R-2:__ Nandula Subrahmanyam, S/o. Venkateswara Rao, age not known, R/o. D.No. 1-30, Kotha Colony, Vilasa, K.Jagannadhapuram, Ainavilli Mandal, E.G.Dt. 533577 (Owner of Lorry B.No. AP 07 TG 3634)
In the above M.V.O.P. No 22/2022 the 2nd respondent hearing date stand posted to **19-05-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.
__Hearing date: 19-05-2023__

N.VENKATARAJU, Advocate
Amalapuram Amalapuram, E.G.Dt
Dt: 22-04-2023 Cell: 9866733542

మహారాజశ్రీ నిడదవోలు అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
__I.A. No. 555/2020__
__O.S. No. 141/2020__

__Between:__
కొండేపర్తి సుబ్బలక్ష్మి -వాది
మరియు
చిక్కం మురళీకృష్ణ and 2 others -ప్రతివాదులు

పై నెంబర్ దావాలో ఒకటో ప్రతివాది అయిన చిక్కం మురళీకృష్ణకి రిజిస్టర్ పోస్టు మరియు కోర్టు వారి ద్వారా దావా సమన్లు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా **ది. 04-5-2023వ తేదీన వాయిదా అయ్యి ఉన్నదని ఆరోజు ఉదయం 10.30 గంటలకు,**

చిక్కం మురళీకృష్ణ, S/o. late ఏడుకొండలు, వయస్సు 52 సంవత్సరాలు, హిందూ, పురుషుడు, డ్రైవర్, R/o. అంబేద్కర్ వీధి దగ్గర, ఊనగట్ల గ్రామం చాగల్లు మండలం, తూర్పుగోదావరి జిల్లా అను వారు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ నిడదవోలు అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు హాజరు కావలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఎస్.కాశీ విశ్వేశ్వరరావు
న్యాయవాది, నిడదవోలు
సెల్: 8978554125

PUBLIC NOTICE

This Public Notice is given on instructions of my client **GUMMADI LALITHA KUMARI, WIFE OF SATYANARAYANA,** Resident of Thotapeta Village, Ramachandrapuram Mandal, Dr. BR Ambedkar Konaseema District.

1. My client borrowing loan from **M/s. Cholamandalam Investment and Finance Company Limitd (CIFCL),** Amalapuram Branch. Gummadi Satyanarayana has got ancestral property, his father Gummadi Subbarao and his brothers orally partitioned their joint family properties in the year 1980. In which Gummadi Subbarao got the property. While enjoying by him, he died intestate, later his wife Gummadi Papa also died intestate. Gummadi Satyanarayana is the only one son to his parents. Later Gummadi Satayanarayana executed Registered Gift Settlement Deed in favour of his wife Gummadi Lalitha Kumari with love and affection on 05-01-2023 under Document No. 48/2023 for the schedule property. My client is only absolute owner for the property.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

__Schedule:__ Dr. B.R.Ambedkar Konaseema District, previously East Godavari District, Draksharama Sub Registry, Ramachandrapuram Mandal, Thotapeta Grama Panchayat Area, Thotapeta Village, R.S. No. 12/1 an extent of 120.83 square yards site previously Tiled House bearing Door No. 4-84 was in existence and the same was removed, by the time of execution of Gift Deed RCC Building is in Slab level (Presently RCC Building is in construction stage) bounded by:
EAST: Site of others - 25' **WEST:** Land of Kanikala Krishna and others - 25'. **SOUTH:** Land of Kata Srinu and others - 43'-06". **NORTH:** House of Gurrala Achhiyamma to some extent, 3 feet width passage to some extent - 43'-06"
With all easementary rights therein.

T.SANTHI KAMALA
Advocate
Amalapuram-533201
Dr. BR Ambedkar Konaseema District
Cell: 7013665313

PUBLIC NOTICE

This Public Notice is given on instructions of my client **Kurasala Satyanarayana, Son of Suryanarayana,** Resident of Palagummi Village, Sakinetipalli Mandal, Dr. BR Ambedkar Konaseema District.

1. My client borrowing loan from **M/s. Cholamandalam Investment and Finance Company Limited (CIFCL),** Amalapuram Branch. My client's father Kurasa Suryanarayana alias Suryarao died in the year 1972. My client's mother Kurasala Satyavathi died on 02-03-2014. Family Members of Kurasala Suryanarayana alias Suryarao and Kurasala Satyavathi are - 1. Kurasala Nageswara Rao, 2. Kurasala Ramarao, 3. Kurasala Satyanarayana (my client), 3. Kurasala Adinarayana, 4. Kurasala Arjunarao, 5. Ravuri Baby Kumari, 6. Kurasala Lakshmi, 7. Kurasala Venkateswara Rao, 8. Kurasala Jyothikumari and 9. Kurasala Vimaladevi, except them there are no other family members to his deceased parents. They are only legal heirs. My client got "C" Share in Registered Partition Deed under Document No. 2260/2018 dated 14-03-2018.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

__Schedule:__ Dr. B.R.Ambedkar Konaseema District, previously East Godavari District, Amalapuram Sub Registry, Ambajipeta Mandal, Mosalapalli Grama Panchayat, Mosalapalli Village R.S. No. 137/10 an extent of 183.33 square yards site nearer Door No. 3-521 (presently RCC Building is in construction stage) ('C' Mark share in the Registered Partition Deed) bounded by:
EAST: Site of Kurasala Vimaladevi and others. **WEST:** Site of Kurasala Ramarao's share. **SOUTH:** Land of Kurasala Peramma. **NORTH:** 8 feet width passage, thereafter compound wall of Dantuluri Krishnamurthy raju.
With easementary rights therein.

T.SANTHI KAMALA
Advocate
Amalapuram-533201
Dr. BR Ambedkar Konaseema District
Cell: 7013665313